# ప్రజాస్వరం

PRAJASWARAM తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక : 08 మంగళవారం, 09 సెప్టెంబర్ 2025 పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


# కాళేశ్వరంపై కాంగ్రెస్ విషం

## తల దగ్గర చేయాల్సిన శంఖుస్థాపన తోక దగ్గర చేస్తున్నారు

**మల్లన్న సాగర్ దగ్గర శంకుస్థాపనకు మొహం చెల్లక.. గండిపేట దగ్గర డ్రామా**

**బీఆర్ఎస్ పార్టీ నుంచి కల్వకుంట్ల కవిత సస్పెండ్**

**పార్టీ లైన్ దాటడంతో కేసీఆర్ కఠిన నిర్ణయం**

**కవిత సస్పెన్షన్ తర్వాత మొదటిసారి మీడియా ముందుకు కేటీఆర్**



హైదరాబాద్, ప్రజాస్వరం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ రేవంత్ సర్కార్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. కాళేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ విషం చిమ్మింది.. ఎన్నికల ముందు విష ప్రచారం చేసింది.. ఎన్నికల తరువాత కూడా కాళేశ్వరం పై కక్ష కట్టింది.. కాళేశ్వరం పై కక్ష కట్టి సిబిఐ విచారణ కు ఆదేశించారు.. వారం తిరగక ముందే మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తెస్తున్నాం అని పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చారు.. తల దగ్గర చేయాల్సిన శంఖుస్థాపన తోక దగ్గర చేస్తున్నారు.. మల్లన్న సాగర్ దగ్గర శంకుస్థాపనకు మొహం చెల్లక.. గండిపేట దగ్గర డ్రామా చేస్తున్నారు.. కాళేశ్వరం కూలేశ్వరం అని చెప్పిన వాళ్లే ఈరోజు అక్కడ నుంచి హైదరాబాద్ కు మంచి నీళ్ళు తెస్తున్నారు.. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన విధంగా చేస్తున్నారు.. కాళేశ్వరం జలాలు తెస్తున్నారా లేదా సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలి.. ఇక్కడ నుంచి నీళ్ళు తెచ్చుకుంటూ విష ప్రచారం చేస్తున్నానందుకు రేవంత్ రెడ్డి ..మిగతా 2లో



## బీజేపీ రాష్ట్ర కమిటీని ప్రకటించిన అధిష్ఠానం

02

- ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, 8 మంది రాష్ట్ర ఉపాధ్యక్షులతో కమిటీ
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా గౌతంరావు, వీరేందర్ గౌడ్, వేముల అశోక్
- ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు



02

## డ్రగ్ కేసులో సంచలన విషయాలు

- రోజు వారి కూలీగా వెళ్లిన పోలీసు



# ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా.. మూసీని ప్రక్షాళన చేస్తాం!

## మూసీ నీళ్ళు విషంగా మారాయి

**మూసీ నీటితో పురిటి సమస్యలు**

**గోదావరి తాగునీటి పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టుకు శంకుస్థాపన**

**రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు**

**రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి**

**ప్రాణహిత చేవెళ్లతో 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం**

**హైదరాబాద్‌కు ప్రంపంచంలో గొప్ప పేరుంది**

**2014 నుంచి ఒక్క చుక్క నిరు నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు**

**గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నాం**

హైదరాబాద్, ప్రజాస్వరం

ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ నదిని తప్పకుండా ప్రక్షాళన చేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత ఏడాదే గోదావరి ఫేజ్ 2, 3 పనులు ప్రారంభిద్దాం అనుకున్నా కొందరు అడ్డుకున్నారని.. గోదావరి ఫేజ్ 2, 3 ద్వారా 20 టీఎంసీల నీటిని తీసుకువస్తాం అని చెప్పారు. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళ్తున్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఉస్మాన్ సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ..మిగతా 2లో



## రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వండి

- తెలంగాణ రైజింగ్ లో బ్యాంకర్ల పాత్ర కీలకం
- నిరుద్యోగ యువత స్వయం సమృద్ధి కోసం బ్యాంకర్లు సహకరించండి

02



## తెలంగాణ రైతాంగం పట్ల కేంద్రం వివక్ష

- రైతులు ఉద్యమించే వరకు చూస్తోంది
- మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వ తీరుపై విమర్శలు

02

## చెత్తను తరలించేందుకు 700 వాహనాలు



**హుస్సేన్ సాగర్ లో పేరకు పోయిన వ్యర్థాలు**

**వినాయక చవతి వేడుకల్లో భాగంగా భారీగా పేరకు పోయిన చెత్త**

**రోడ్లపై 20 వేల టన్నులకు పైగా చెత్త వేసిన భక్తులు**

**రంగంలోకి దిగి శుభ్రం చేస్తున్న జీహెచ్ఎంసీ కార్మికులు**

హైదరాబాద్, ప్రజాస్వరం

హైదరాబాద్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి వీధిలో గణేష్ విగ్రహం ఏర్పాటు చేసి.. ప్రత్యేక ..మిగతా 3లో

# నేపాల్‌లో రణరంగం

**సోషల్ మీడియాపై నిషేధంతో హింస, 9 మంది మృతి**

**ఖాట్మండులో హింసాత్మకంగా మారిన యువత ఆందోళన**

**పోలీసుల కాల్పులు.. 9 మంది నిరసనకారుల మృతి, 42 మందికి గాయాలు**

**నిషేధంతో పాటు ప్రభుత్వ అవినీతిపై కూడా యువత ఆగ్రహం**

**పార్లమెంట్ ముట్టడికి యత్నం..**

**ఖాట్మండులో కర్ఫ్యూ విధింపు**

**ఇతర నగరాలకూ పాకిన ఆందోళనలు**



ఖాట్మండు, ప్రజాస్వరం

సోషల్ మీడియా వేదికలపై ప్రభుత్వం విధించిన నిషేధం నేపాల్‌ను రణరంగంగా మార్చింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. రాజధాని ఖాట్మండులో సోమవారం జరిగిన నిరసనల సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 42 మందికి పైగా గాయపడటంతో ..మిగతా 2లో

# రాహుల్ ప్రధాని కావడం దేశానికి అవసరం

**అందరం కలిసికట్టుగా పని చేసి రాహుల్‌ని ప్రధాని చేయాలి**

**పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వంలో ఏదో పదవి**

**నేను చేపట్టే ప్రతి పనికి సీఎం, మంత్రివర్గం అండగా ఉంటుంది**

**మీడియా సమావేశంలో మల్లు భట్టివిక్రమార్క**

హైదరాబాద్, ప్రజాస్వరం



రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం దేశానికి ఎంతో అవసరమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు శ్రమించిన ..మిగతా 3లో

## బీఆర్ఎస్ ఇంటి లొల్లులకే సరిపోతోంది!



03

**బీఆర్ఎస్ ఎందుకు ఓటింగ్‌లో పాల్గొనదు**

**జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ న్యాయ కోవిధుడు**

**ఓటు వేయలేమని బీఆర్ఎస్ చెప్పడం విడ్డూరం**



# నేపాల్‌లో రణరంగం

మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ సహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా 'హమి నేపాల్' అనే సంస్థ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు సోమవారం ఉదయం ఖాట్మండులోని మైతిఘర్ వద్ద సమావేశమయ్యారు. "సోషల్ మీడియాను కాదు, అవినీతిని మూసేయండి," "మా భావప్రకటనా స్వేచ్ఛను హరించవద్దు" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ జెండాలు చేతబూని, జాతీయ గీతం ఆలపిస్తూ పార్లమెంట్ భవనం వైపు భారీ ర్యాలీగా కదిలారు. ఆందోళనకారులు పార్లమెంట్ భవనాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బారికేడ్లను దాటుకుని లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు మొదట టియర్ గ్యాస్, వాటర్ కానన్లను ప్రయోగించారు. అయినప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో న్యూ బానేశ్వర్ ప్రాంతం దద్దరిల్లింది. కాల్పుల్లో గాయపడిన వారిని సమీపంలోని సివిల్, ఎవరెస్ట్ ఆసుపత్రులకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 9 మంది మరణించినట్లు సివిల్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహన్ చంద్ర రేగ్మి ధ్రువీకరించారు. సోషల్ మీడియా నిషేధం తమ ఆగ్రహానికి తక్షణ కారణమే అయినప్పటికీ, దేశంలో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థాగత అవినీతే తమ ప్రధాన ఆందోళనకు కారణమని నిరసనకారులు స్పష్టం చేశారు. "ఈ నిషేధం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. గత తరాలు అన్నీ సహించాయి, కానీ మా తరంతో ఇది ఆగాలి" అని ఇక్షమా తుమ్రోక్ అనే విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లర్ల నేపథ్యంలో ఖాట్మండు జిల్లా యంత్రాంగం నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది. రాష్ట్రపతి, ప్రధాని నివాసాలు, సింఘ దర్బార్ పరిసరాల్లో మధ్యాహ్నం 12:30 నుంచి రాత్రి 10 గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుందని అధికారులు ప్రకటించారు. ఖాట్మండులో మొదలైన ఈ నిరసనలు క్రమంగా దేశంలోని ఇతర ప్రధాన నగరాలకు కూడా వ్యాపిస్తున్నాయి.

# డ్రగ్ కేసులో సంచల విషయాలు

- **రోజు వారి కూలీగా వెళ్లిన పోలీసు**

హైదరాబాద్, ప్రజాస్వరం

హైదరాబాద్ లో ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసుల డెకరేషన్ ఆపరేషన్ నిర్వహించారు. చర్లపల్లి డ్రగ్ కేసులో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. రోజు వారి కూలీగా వెళ్లిన ముంబై పోలీసు గుట్టురట్టు చేశాడు. కానిస్టేబుల్ ను ఆ కంపెనీలో కూలీగా పంపి డ్రగ్స్ తయారీ జరుగుతున్నట్లు పక్కాగా నిర్ధారించుకున్నారు. ఆ తర్వాత చర్లపల్లి లోని వాగ్దేవి ల్యాబ్ లో మెరుపు దాడులు చేశారు. ప్రధాన నిందితుడు శ్రీనివాస్ & విజయ్ ఓలేటి, తానాజి పట్వారీ అరెస్ట్.. బంగ్లాదేశీ యువతి అరెస్టుతో డ్రగ్ డెన్ గుట్టురట్టైంది. ముంబై శాంతి భద్రతల ఏసీపీ దత్తాత్రేయ శిందే, క్రైమ్ బ్రాంచ్, (డివి ఇన్4) ఇన్స్పెక్టర్ ప్రమోద్ నేతృత్వంలో దర్యాప్తు సాగుతోంది. పోలీస్ టీమ్స్ దశల వారీగా డ్రగ్స్ సరఫరా నెట్ వర్క్ ఛేదించారు. ఒకటి రెండు దశలో ఉండే వ్యక్తులు ఎవరూ? మూడో దశలో ఉండే వారికి తెలియకుండా ప్రధాన నిందితుడు శ్రీనివాస్ విజయ్ ఓరేటి జాగ్రత్తలు ఎలా తీసుకున్నారు?.. బంగ్లా యువతి పాతిమా హైదరాబాద్ లో నెట్ వర్క్ పై పోలీసులు ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకు 10 మందిని అరెస్టు చేశారు. ముడిపదార్థాలపై అసలు పేర్లు కాకుండా.. ఇతర లేబుళ్లను అంటించి, హైదరాబాద్ తరలించిన ఓలేటి గ్యాంగ్.. ఓలేటి హైదరాబాద్ టెకీలకు మెపిడ్రిన్ డ్రగ్ అందజేసినట్లు నిర్ధారణ అయింది. ల్యాబ్ లో మెపిడ్రిన్ తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు, రసాయనాల డ్రమ్ములను మహారాష్ట్ర తరలించారు. గత ఏడాది తెలంగాణలో 107 కిలోల మెపిడ్రిన్ సీజ్ చేసిన తెలంగాణ నార్కోటిక్స్ పోలీస్.. శ్రీనివాస్ ఓలేటి విజయ్ నెట్వర్క్ పై గతంలో దృష్టి సారించిన తెలంగాణ నార్కోటిక్ బ్యూరో పోలీసులు.. ముంబై, గోవా, బెంగళూరుకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు నిర్ధారణ అయ్యింది. చర్లపల్లితో పాటు, నాచారం, మల్లాపూర్ పారిశ్రామిక వాడల్లో ఉన్న కంపెనీలు ఏయే ఉత్పత్తులను తయారు చేస్తున్నాయి? కాలిగా ఉన్న కంపెనీల చిట్టాపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుపుతున్నారు పోలీసులు.

# బీజేపీ రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించిన అధిష్ఠానం

- **ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, 8 మంది రాష్ట్ర ఉపాధ్యక్షులతో కమిటీ**
- **రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా గౌతంరావు, వీరేందర్ గౌడ్, వేముల అశోక్**
- **ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు**

హైదరాబాద్, ప్రజాస్వరం

బీజేపీ అధిష్ఠానం తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించింది. ఈ కమిటీలో ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఎనిమిది మంది రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉంటారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా గౌతంరావు, తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్‌లను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, బండారి శాంతి కుమార్, కొల్లి మాధవి, జయశ్రీ, బండా కార్తీక్ రెడ్డి, రఘునాథ్ రావు, కల్యాణ్ నాయక్‌లను నియమించినట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా, వివిధ మోర్చాలకు రాష్ట్ర అధ్యక్షులను కూడా నియమించారు.

# ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా..
# మూసీ నదిని ప్రక్షాళన చేస్తాం!

మొదటిపేజీ తరువాయి

ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటి న్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. 'అప్పట్లో ఐటీ మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. మూసీ నీళ్ళు విషంగా మారాయి. భువనగిరి, చౌటుప్పల్ ప్రాంతాల్లో విషపు నీళ్ళు పారుతున్నాయి. మూసీ నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలు వస్తున్నాయి. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ నదిని తప్పకుండా ప్రక్షాళన చేస్తాం. పోయిన ఏడాదే గోదావరి ఫేజ్ 2, 3 పనులు ప్రారంభిద్దాం అనుకున్నా కొందరు అడ్డుకున్నారు. గోదావరి ఫేజ్ 2, 3 ద్వారా 20 టీఎంసీల నీటిని తీసుకువస్తాం. వీటిలో 16 టీఎంసీలు తాగునీటి కోసం,



మిగతా 4 టీఎంసీలతో మూసీని బాగు చేస్తాం' అని సీఎం చెప్పారు. 'ఒక వ్యక్తి తాడిచెట్టు లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. మహారాష్ట్ర సీఎంతో మాట్లాడాను. త్వరలో నీరుగా కలుస్తా, తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు కట్టడానికి సహకారం కోరుతా. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తాం' అని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

**సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు.. మూసీ మాత్రం జరగొద్దా?**

నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని.. ఎవరెన్ని సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య మాత్రమే కాకుండా.. నల్గొండ ఫ్లోరైడ్ సమస్య కూడా తీరుతుందన్నారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం ఈరోజు శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. తాగునీటి సరఫరా పథకంకు శంకుస్థాపన అనంతరం సీఎం మాట్లాడుతూ... 'నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగింది. నరేంద్ర మోదీ గంగా నది ప్రక్షాళన చేశారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా?' అని ప్రశ్నించారు. 'గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విదంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుంది అన్నట్లు చేద్దాం. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేదోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుంది అనుకుంటున్నాను. బీఆర్ఎస్ వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి?' అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ విషం

మొదటిపేజీ తరువాయి

క్షమాపణ చెప్పాలి.. లక్ష కోట్ల కుంభకోణం అని విమర్శలు చేశారు.. మొత్తం 94 వేల కోట్లు ఖర్చు అయితే 250 కోట్ల పని దగ్గర రిపేర్ లు వచ్చాయి.. కుంగిన చోట ఏజెన్సీ వచ్చి రిపేర్ చేస్తామంటే ప్రభుత్వం ఒప్పుకోవట్లేదు.. అబద్ధాలు చెప్పినందుకు సీఎం రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కు నీళ్లు తీసుకోస్తాం అంటున్న ఈ ప్రాజెక్టు లో చాలా పెద్ద కుంభకోణం ఉంది.. 11 వందల కోట్ల తో పూర్తయ్యే ఈ ప్రాజెక్టు కు 7వేల నాలుగు వందల కోట్ల కు పెంచారు.. తక్కువ ఖర్చు తో పూర్తి అయ్యే దానిని పక్కకు పెట్టి ఎక్కువ ఖర్చు తో చేస్తున్నారు.. ఇందులో అవినీతి కోణం మాత్రమే కాదు క్రిమినల్ కోణం కూడా ఉంది.. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలడానికి కారణం అయిన కంపెనీ కే ఈ ప్రాజెక్టు ఇస్తున్నారు.. వాళ్లపై చర్యలు తీసుకోకుండా మళ్లీ కొత్త ప్రాజెక్టు ఇస్తున్నారు.. కేంద్రం బ్లాక్ చెసిన కంపెనీ కే మళ్ళీ కొత్త పనులు ఇస్తున్నారని ఆరోపించారు.

**బీఆర్ఎస్ పార్టీ నుంచి కే.కవిత సస్పెండ్**



బీఆర్ఎస్ పార్టీ నుంచి కే.కవిత సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. కొంతకాలంగా సొంత పార్టీ నేతలపై విమర్శలు గుప్పిస్తున్న కవితపై గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారు. పార్టీ లైన్ దాటడంతో.. సొంత కూతురు అని కూడా చూడకుండా కేసీఆర్ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఆ మరుసటి రోజే కవిత మీడియా సమావేశం నిర్వహించి.. ఎమ్మెల్సీ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కవిత సస్పెన్షన్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మొదటిసారి స్పందించారు. కవిత వ్యాఖ్యలపై మాట్లాడాల్సిన అవసరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికే పార్టీలో చర్చించి ఒక నిర్ణయం తీసుకున్నాం అని, మరలా మాట్లాడానికి ఏమీ లేదన్నారు. ఒకసారి ఆక్షన్ తీసుకున్నాక నిర్ణయంలో మార్పు ఉండదు అని చెప్పారు. కవితపై చర్యలు తీసుకున్నాక ఇక మాట్లాడేదేమి లేదని పేర్కొన్నారు. కవిత విషయంపై ఎక్కువగా మాట్లాడానికి కేటీఆర్ ఆసక్తి చూపలేదు. ఒక్క ముక్కలో కవిత సస్పెన్షన్‌పై క్లారిటీ ఇచ్చారు. ఆ వెంటనే ఉపరాష్ట్రపతి ఎన్నికలపై మాట్లాడారు. ప్రస్తుతం కేటీఆర్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి చేయనున్న మూసీ నది పునరుజ్జీవం శంకుస్థాపనపై కేటీఆర్ విమర్శలు చేశారు. శంకుస్థాపన చేయాల్సి వస్తే కొండపోచమ్మ సాగర్ లేదా మల్లన్నసాగర్ వద్ద చేయాలని.. కానీ గండిపేట వద్ద చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గుండె కాయను వదిలిపెట్టి.. గండిపేట వద్ద చేస్తున్నారు. ఇవాళ గండిపేటకు మీరు తెస్తున్నది కాళేశ్వరం జలాలు కాదా?, మల్లన్న సాగర్ నుంచే నీరు హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారన్నారు. కాళేశ్వరం నీళ్లు వాడుకుంటూ తపైనే దుష్ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.



# తెలంగాణ రైతాంగం పట్ల కేంద్రం వివక్ష

- **రైతులు ఉద్యమించే వరకు చూస్తోంది**
- **మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వ తీరుపై విమర్శలు**

హైదరాబాద్ ప్రజాస్వరం

మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగం పట్ల వివక్షత చూపిస్తుందన్నారు. ఎరువుల తయారీ, సరఫరా భాద్యత కేంద్రానిదే.. ఉద్దేశ పూర్వకముగా రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ఓపెన్ చేయట్లేదు.. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా పట్టించుకోట్లేదు.. మీకు చేతనైతే కేంద్రం మెడలు వంచి ఎరువులు తెండి.. రైతులు ఉద్యమించే వరకు కేంద్ర ప్రభుత్వం చూస్తుంది.. కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చెడగొట్టాలని బీజేపీ చూస్తుంది అని అనుమానం వస్తుంది.. రామచందర్ రావుకు అవగాహన లేదు, సోయి లేదు.. ఆయనకు రైతుల గురించి తెలియదు ఎరువుల గురించి తెలియదు.. పార్టీ అధ్యక్షుడిగా తెలంగాణ రైతులకు ఎరువులు ఇవ్వాలని బాధ్యత లేదా?.. ఏరోజు అయినా కేంద్రానికి లేఖ రాసిండా?.. రైతుల సహకారంతో త్వరలో బీజేపీ వ్యతిరేక కార్యక్రమాలు చేపడతాం.. దిగుబడి తక్కువైతే రాష్ట్ర ఆదాయం తగ్గిపోతుంది. తెలంగాణ ప్రభుత్వం రూ. 22వేల కోట్లు రైతులకు ఋుణ మాఫీ చేసినందుకు ఎరువులు ఇవ్వట్లేదా?.. రైతు భరోసా ఇచ్చినందుకు ఎరువులు ఇవ్వట్లేదా.. కేంద్ర మంత్రుల కిషన్ రెడ్డి, బండి సంజయ్ చెప్పాలి.. కాంగ్రెస్ కు చెడ్డ పేరు తేవాలని పానిక్ కు గురి చేస్తుంది.. బీఆర్ఎస్ నాయకులు రైతులను పానిక్ కు గురి చేస్తున్నారు.. ఎరువులు ఇచ్చిన పార్టీకి ఓటు వేస్తామని బీఆర్ఎస్ అంటుంది. తెలుగు బిడ్డ సుదర్శన్ రెడ్డి కి ఓటు వేయండి.. రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడుతున్న విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులం కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని తెలిపారు.



# రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వండి

- **తెలంగాణ రైజింగ్ లో బ్యాంకర్ల పాత్ర కీలకం**
- **నిరుద్యోగ యువత స్వయం సమృద్ధి కోసం బ్యాంకర్లు సహకరించండి**

హైదరాబాద్, ప్రజాస్వరం

బ్యాంకర్ల మీటింగ్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ లో బ్యాంకర్ల పాత్ర కీలకం.. అభినందనీయం.. తెలంగాణ తలసరి ఆదాయం పెరిగింది.. బ్యాంకర్ల పని తీరు కూడా అభినందనీయం.. వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల జాబితాల్లో తెలంగాణ చేరింది.. రైతు రుణమాఫీ.. రైతు భరోసా.. ప్రాజెక్టుల నిర్మాణం.. ఉచిత కరెంట్ లాంటి వాటితో వ్యవసాయ భాగస్వామ్యం పెరిగింది.. ఎఫ్ సీఐ కి ధాన్యం ఎక్కువ పంపిస్తున్న రాష్ట్రం కూడా తెలంగాణనే.. బిజినెస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం మాది.. చిన్న.. భారీ తరహా పరిశ్రమల గ్రోతింగ్ పెరిగింది.. బ్యాంకర్లకు విజ్ఞప్తి.. అవసరమైన పేదలకు.. ఆర్థికంగా ఎదగాలని చూస్తున్న వర్గాలకు అండగా ఉండండి.. 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం.. నిరుద్యోగ యువత స్వయం సమృద్ధి కోసం బ్యాంకర్లు సహకరించండి.. రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వండి.. ఆస్తుల తాకట్టు, ఫిక్స్డ్ డిపాజిట్లు చేయండి అంటూ రైతులను ఒత్తిడి చేయవద్దని సూచించారు. బ్యాంకర్లు మానవీయ కోణంలో ఆలోచించాలని కోరారు.

# బీఆర్ఎస్ ఇంటి లొల్లులకే సరిపోతోంది!



- బీఆర్ఎస్ ఎందుకు ఓటింగ్‌లో పాల్గొనదు
- జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ న్యాయకోవిధుడు
- ఓటు వేయలేమని బీఆర్ఎస్ చెప్పడం విడ్డూరం

హైదరాబాద్, ప్రజాస్వరం

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎందుకు ఓటింగ్‌లో పాల్గొనదు అని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ న్యాయకోవిధుడు అని, ఆయనకు మద్దతు ఇవ్వకపోవడానికి కారణమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేయలేమని బీఆర్ఎస్ చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయాలకు కనెక్షన్ లేకుండా బీఆర్ఎస్ మారిందని, ఇంటి లొల్లిలకే పార్టీ పెద్దలకు సరిపోతోందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చిందని ఎంపీ చామల గుర్తుచేశారు. ఈరోజు కాంగ్రెస్ ఎంపీ చామల మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. 'ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎందుకు ఓటింగ్‌లో పాల్గొనదు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ న్యాయ కోవిధుడు. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వకపోవడానికి కారణమేంటో చెప్పాలి. రాజకీయాలకు కనెక్షన్ లేకుండా బీఆర్ఎస్ మారింది. ఇంటి లొల్లిలకే వాళ్లకు సరిపోతోంది. పార్టీ పేరు మారాక తెలంగాణకు సంబంధం లేకుండా పోయింది బీఆర్ఎస్. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గుండు సున్నా వచ్చింది. తెలంగాణలో జరిగే ఎన్నికల్లోను ప్రజలు ఆ పార్టీకి ఓట్లు వేయొద్దని కోరుతున్నా' అని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. 'బీఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ చేసిన వాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా. పోలీస్ అధికారిగా ఉండి, తన తోటి పోలీసులు చేస్తున్న విధులను కించపరిచేలా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు. గత ప్రభుత్వంలో డ్రగ్ కేసులు కాలేదు, విచ్చల విడిగా డ్రగ్స్ ఉపయోగించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు బీఎస్పీ నేతగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడింది మర్చి పోయారా. అప్పట్లో డ్రగ్స్ స్వేచ్ఛగా దొరుకుతున్నాయంటూ ప్రవీణ్ కుమార్ ప్రెస్ మీట్ పెట్టాడు. ఇపుడు పార్టీ మారాక బీఆర్ఎస్ నాయకులను ప్రసన్నం చేసుకునేందుకే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కామెంట్స్ చేస్తోండు. సీఎంగా రేవంత్ బాధ్యత తీసుకున్నాక, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపారు. మీరు యదేచ్ఛగా వదిలిపెట్టిన వాళ్లపై కేసులు పెడుతున్నాం. తెలంగాణ ప్రజలను ప్రవీణ్ కుమార్ తప్పు దోవ పట్టిస్తున్నారు' అని ఎంపీ చామల మండిపడ్డారు.

# రాహుల్ ప్రధాని కావడం దేశానికి అవసరం

మొదటిపేజీ తరువాయి



ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒక అవకాశం తప్పకుండా లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేపట్టిన ప్రతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రివర్గం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ విషయంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి న్యాయం చేకూరుస్తామని ఆయన అన్నారు. 42 శాతం రిజర్వేషన్ బిల్లును బీజేపీ రాష్ట్రపతి వద్ద నిలిపివేసిందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర దాగి ఉందని ఆయన వ్యాఖ్యానించారు.




# చెత్తను తరలించేందుకు 700 వాహనాలు

మొదటిపేజీ తరువాయి

పూజలతో గణనాథుడిని ఆరాధించారు. ఇదంతా బాగానే ఉన్నప్పట్టికి.. విగ్రహాలను హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేశారు. దాదాపు కొన్ని వేల విగ్రహాలను ట్యాంక్ బండ్ లో నిమజ్జనం చేశారు. ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసింది. అయితే విగ్రహాలతో పాటు 32 వేల టన్నుల చెత్త, వ్యర్థాలు పేరుకు పోయాయని అధికారులు వెల్లడించారు. రోడ్లపై చెత్తను, 'సాగర్'లో వ్యర్థాలను జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సిబ్బంది ఇంకా తొలగిస్తూనే ఉన్నారు. ఉత్సవాలు జరిగిన 11 రోజులపాటు గ్రేటర్ రోడ్లపై భక్తులు 20 వేల టన్నులకు పైగా చెత్త వేశారని అధికారులు ప్రకటించారు. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం అర్ధరాత్రి వరకు ఒక్కరోజులోనే 4 వేల టన్నుల చెత్త బయటపడిందన్నారు. దీన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయించామన్నారు జీహెచ్ఎంసీ అధికారు..రోడ్లపై చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డులకు తరలించేందుకు 700 వాహనాలను వినియోగించామన్నారు. నిమజ్జనం జరిగిన ప్రాంతాల్లో పేపర్ షాట్లను తొలగించేందుకు ప్రైవేటుకు చెందిన ఒక జటాయ్ యంత్రాన్ని వాడామన్నారు. రోడ్డుపై నుంచి నేరుగా మెషీన్‌లోపలకు చెత్తను తీసుకోవడమే దీని ప్రత్యేకత. మిగతా ప్రాంతాల్లో పేపర్ షాట్ల తొలగింపునకు శానిటేషన్ కార్మికులు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని చెప్పారు. తిఏటా నిమజ్జనం చివరి రెండు రోజుల్లోనే ఎక్కువగా చెత్త, వ్యర్థాలు వస్తుండడంతో ఈ ఆదివారం, సోమవారం జీహెచ్ఎంసీ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. సోమవారం సాయంత్రానికి పూర్తిగా వ్యర్థాలను తొలగిస్తామని అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణ ఉద్యమజీవి కాళోజి



ప్రజా కవి కాళోజి వివక్షత ఎక్కడున్నా వ్యతిరేకించాడు, మంచిని స్వాగతించాడు, అన్యాయం, అణిచివేతలపై తిరగబడ్డాడు. తెలంగాణ వైతాళికుడని పేరు గన్నాడు. ఈ నేల సాంస్కృతిక వారసత్వంలో నుండి ఎదిగిన మహనీయుడే కాళోజి, 09/09/1914, కాళోజి రట్టహళ్ళి అనే ఊరిలో పుట్టాడు. ఇది బీజాపూర్ జిల్లాలో ఉన్నది. కాళోజి చిన్నతనంలో వీరి కుటుంబం కొన్నేండ్లు మహారాష్ట్రలోని 'సాయిరాం'అనే గ్రామంలోను, కొంతకాలం తెలంగాణలోని ఇలెందు తాలూకా 'కారేపల్లి' గ్రామంలోను నివసించింది. 1917 వరకు కాళోజి కుటుంబం హనుమకొండ లో ఉండేది. తర్వాత మడికొండకు మారడం జరిగింది. తర్వాత కాళోజి అన్న రామేశ్వర రావు, న్యాయ శాస్త్రం, చదవడానికి హైదరాబాద్ పోవలసి వచ్చింది. దాంతో కాళోజి పాతబస్తీలోని చౌమహల్లా కాన్గీబడీల సెకండ్ ఫారం లో చేరాడు. తర్వాత సుల్తాన్ బజార్ లోని రెసిడెన్సి మిడిల్ స్కూల్లో చేరాడు. ఉన్నత విద్య కోసం 1934 లో వరంగల్ కాలేజీయేట్ హైస్కూల్లో ఇంటర్మీడియట్ లో ప్రవేశించాడు. 1939లో "లా" పూర్తి చేశాడు. కాళోజి నిరంతర ఉద్యమ జీవి తన కాలంలో జరిగిన అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రతి విషయాన్ని ప్రశ్నించాడు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నాడు. రజాకార్ల నెదురించి జైలు జీవితం గడిపాడు. నిజాం రాజును ఎదిరించాడు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు కూడా పోరు చేసినటువంటి వ్యక్తి కాళోజి తనకోసం కాకుండా, ఇతరుల బాగు కోసం పోరాడే తత్వం సామాజిక కలిగి ఉన్న కాళోజి. తెలంగాణ పక్షాన నిలిచి తాడిత, పీడిత ప్రజల గుండెల్లో కొలువైన కవి కాళోజి. మాటలలో, చేతులలో , ఆలోచనలలో, ఆవేదనలో, వెష భాషలలో, ప్రవర్తనలో, తెలంగాణ స్వరూపం సంపూర్ణంగా కనిపిస్తుంది. దాశరథి "తెలంగాణ ఆధునిక సాహిత్య ముఖ ద్వారం కాళోజీ అని తన కవిత్వాన్ని ప్రజల జీవితాల్లోకి పేరుపొందించిన వాడు కాళోజీ అని పేర్కొన్నాడు. సమాజ గొడవను తన గొడవగా చేసుకొని "నా గొడవ "పేరుతో అనేక కవితలు రాసి వాటిని ఎనిమిది సంపుటాలుగా విలువరించాడు. ఆయన దృష్టిలో భాష రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి "బడి పలుకుల భాష" రెండవది జనం నిత్య వ్యవహారముల వాడే "పలుకుబడుల భాష" ఒక రకంగా చెప్పాలంటే మొదటిది గ్రాంధిక భాష. రెండవది వ్యవహారిక భాష. ఈ వ్యవహారిక భాష జీవన భాష.ఏ భాషకైన జీవదాతువు మాండలికమే. కాళోజి జీవన భాష వైపే మొగ్గు చూపాడు."ప్రాంతే తరులే దోపిడి చేస్తే పొలిమేర దాకా తన్ని తరుముతాం! ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తాం! అని తెలంగాణ మనస్తత్వాన్ని చిత్రించాడు. కాళోజి కవిగా, ఉద్యమకారునిగా పేరుందిన కాళోజి కథకుడిగా కూడా రాణించాడు. కథల్లో స్వచ్ఛత, సూటిదనం, నచ్చని విషయాలపై స్పష్టంగా కనిపిస్తుంది. "అన్యాయాన్ని ఎదిరించినోడే తనకు ఆరాధ్యుడని చెప్పాడు" ప్రజాస్వామ్యంలో ఓటుకు చాలా విలువ ఉంటుందని భావించాడు. ఓటు హక్కు ప్రజాస్వామిక మైనదని ప్రకటిస్తూ మెడలో బోర్డు వేసుకొని తిరిగాడు. స్వేచ్ఛ ప్రవృత్తి ప్రవర్తనలో కనిపిస్తుంది. వ్యక్తిత్వం, స్వేచ్ఛ అని రెండు ప్రధాన విషయాలను మనిషి కోల్పోకూడదని చెప్పాడు. ప్రజల వైపుగా కవిత్వం వినిపించి నిజాం రాజును ఎదిరించాడు. నిరంకుశ ప్రభుత్వాన్ని ధిక్కరించాడు. అందుకే ఆయన ఉద్యమ కవి. బ్రతుకంతా దేశంగా, ప్రజలుగా, ఉద్యమాలుగా బతికిన, ప్రజాకవి కాళోజి నారాయణరావు.తన సామాజిక జీవితం ద్వారా ఆయని చ్చిన స్ఫూర్తి భావప్రసారం ముందు తరాలకు శక్తినిస్తుంది. ఆయన జీవితం, కవిత్వం భావితరాలకు ఆదర్శం.

**సెప్టెంబర్ 09 కాళోజి జయంతి.**
**తెలంగాణ భాషా దినోత్సవం.**



**దేవులపల్లి రమేశ్,**
**సిద్దిపేట, నంగునూర్,**
**9963701294.**





# తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్

- 12 గోల్డ్, నాలుగు సిల్వర్ తో ఓరల్ ఛాంపియన్షిప్ లో ద్వితీయ స్థానం.. పిఈటి సంతోష్ రెడ్డి

శామీర్ పేట సెప్టెంబర్ 8(ప్రజాస్వరం) :

తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5, 6,7 తేదీలలో నిర్మల్ జిల్లాలో జరిగిన తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ సబ్ జూనియర్ ఛాంపియన్ లో 500 మంది 26 జిల్లాల నుండి యోగా అథ్లెట్స్ పాల్గొనడం జరిగింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి 23 మంది వస్తున్న యోగ క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. 12 గోల్డ్ నాలుగు సిల్వర్ తో ఓరల్ ఛాంపియన్షిప్ లో ద్వితీయ స్థానం పొంది తన హవాచాటుకుంది. తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వారి టీమును యోగా అథ్లెట్స్ ను అభినందించారు. విజయం సాధించడానికి కృషిచేసిన కోచ్ లు. పూరెల్లి సంతోష్ రెడ్డి, పూర్ణ సాయి, స్నేహ, స్వప్న భవానిలకు ప్రత్యేక అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





# కలెక్టరేట్ ను ముట్టడి చేసిన వికలాంగులు

శామీర్ పేట/కలెక్టరేట్, సెప్టెంబర్ 08, (ప్రజాస్వరం ) :

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వికలాంగులు సోమవారం ధర్నా నిర్వహించడం జరిగింది. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు పెన్షన్లు రూ,4000 నుండి రూ6000 వేలకు వృద్ధులు వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికుల పెన్షన్లు రూ,2000 నుండి రూ,4000 వేలకు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని నిలపెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది.అదే విధంగా కొత్తగా పెన్షన్స్ కోసం దరఖాస్తు చేసుకొని 5, 6 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు మంజూరు చేయడం లేదు. కావున పెంచిన పెన్షన్లు వెంటనే ఇవ్వాలి పెండింగ్లో ఉన్న పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి. వికలాంగులకు 5శాతం జి ఓ ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వికలాంగులకు పంచాయితీ నుండి పార్లమెంట్ వరకు రిజర్వేషన్స్ కల్పించాలని 25 డైమండ్స్ పైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం అంతకు ముందు ఎంఆర్పీఎస్ జలమండలి నాయకులు ఎన్.వై.అశోక్ బచ్చలికూర స్వామి సురేష్ పాటలతో ధర్నాను మరింత ఉప్పు తెచ్చారు. ధర్నా అనంతరం జిల్లా అధికారి ఏ ఓ.రామ్మోహన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జి తిప్పారపు. లక్ష్మణ్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశపాగ. రామచందర్ మాదిగ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎంఆర్పీఎస్ అధ్యక్షులు పంగ.టీడిపి సీనియర్ నాయకులు బత్తిని. నర్సింహా గౌడ్ తన మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్ మాదిగ పరమేష్, పరుశురాం, శివ కుమార్, బలనరసింహా, రామకృష్ణ, అంజి, శేఖర్, కృష్ణ, రసమల.యాదగిరి, విహెచ్పీఎస్ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జి నర్సింహా, వై.రాము, లక్ష్మీ, శై.షబానా, రజిత, గోపమ్మ, జ్యోతి, అల్లజీ, వెంకటస్వామి, శైలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

- **నేటి నుండి 13 వ తేదీ వరకు.**

**శామీర్ పేట సెప్టెంబర్ 8(ప్రజాస్వరం)**



నేటి నుండి ఈనెల 13 వ తేదీ వరకు మేడ్చల్ కోర్టులో లోక్ అదాలత్ జరుగుతుంది, కావున చిన్న చిన్న తగాదాలకే కేసులు నమోదు అయినచో, రాజీ పడుటకు వీలున్న అన్ని కేసులలో ఇరుపార్టీలు మేడ్చల్ కోర్టుకి వచ్చి ఈనెల 8 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరుగుతున్న లోక్ అదాలత్ లో రాజీ పడి మీ కేసులను పరిష్కారం చేసుకోవచ్చు. ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని జినోమ్ వ్యాలీ సిఐ గోపగాని గురువయ్య, కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు.



# గ్రీన్ అంబాసిడర్ల బకాయి వేతనాలు చెల్లించాలి

- **ఎంపీడీవో రమేష్ కి వినతిపత్రం ఇవ్వడం**

**మన్యం జిల్లా, సెప్టెంబర్ 8 (ప్రజా స్వరం)**

ఎంపీడీవో కార్యాలయం వద్ద ఈరోజు అనగా సోమవారం సిఐటి ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది ఈ ధర్నా అనంతరం ఎంపీడీవో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఎంపీడీవో వినతిపత్రం ఇచ్చిన అనంతరం సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి గ్రీన్ అంబాసిడర్ల మండల నాయకులు కొండ గౌర్రి చంటి రాఘవ మాట్లాడుతూ కొమరాడ మండలంలో 31 పంచాయతీలలో పారిశుధ్యం మెరుగుకు ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్స్ కార్మికుల పట్ల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని విమర్శించారు. ప్రభుత్వం నేరుగా పారిశుధ్య కార్మికులకు (గ్రీన్ అంబాసిడర్లకు) జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఇప్పటికే మండలంలో కొన్ని పంచాయితీలో రెండు నెలలు కొన్ని పంచాయితీల్లో మూడు నెలలు కొన్ని పంచాయితీలు నాలుగు నెలల కొన్ని పంచాయితీలో ఐదు నెలల వరకు ఈరోజు జీతాలు లేక చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉందని పాత వేతనాలు చెల్లించాల్సి ఉందని దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు... కొన్ని పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు నిధులను దుర్వినియోగం చేస్తూ పారిశుద్ధ్య కార్మికులైన గ్రీన్ అంబాసిడర్లకు తీవ్ర నష్టం చేస్తున్నారని, చెల్లిస్తున్న అరకొర వేతనాలలో కూడా కోతలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం హెల్త్ అలవెన్స్ నాలుగు వేల రూపాయలు జీతంతో కలిపి చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అవి అమలు చేయడం లేదని విమర్శించారు.. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని బకాయి వేతనాలు చెల్లించాలని అలాగే పనిముట్లు గ్రావ్జులు రిక్షాలకి సంబంధించిన మెయింటెనెన్స్ ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికైనా బకాయిలు చెల్లించకపోతే మండలంలో ఉన్న కార్మికులను ఐక్యం చేసి ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులకి విన్నవించుకుంటున్నాము ఈ కార్యక్రమంలో , పలువురు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు!



# భవన నిర్మాణా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **సిఐటియు డిమాండ్**
- **పార్వతీపురం డీఆర్ఓకు అందించిన వినతి**

**మన్యం జిల్లా : సెప్టెంబర్ 8 (ప్రజాస్వరం):**

ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, కార్మికుల సమస్యల పరిష్కరించాలని కార్మికుల, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పార్వతీపురం కలక్టరేట్ గేటు ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిఆర్ఓ హేమలతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.గౌరీశ్వరరావు, ఆర్.రాము, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30లక్షల మంది భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఇసుక క్వారీలు ఆపివేసి కార్మికులకు పనులు లేకుండా అన్యాయం చేశారని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా గతంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపేస్తూ గత వైసిపి ప్రభుత్వం 1214 మేమో జారీచేసిందని తెలిపారు. ఫలితంగా లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురిఅయ్యారని వాపోయారు. గత ఎన్నికలకు ముందు కూటమి పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని పునరుద్ధలస్తామని బోడ్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయిస్తామని హామీ ఇచ్చారనీ, దాంతో గత వైసిపి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొన్న భవన నిర్మాణ కార్మికులుకి చంద్రబాబు పెట్టిన మ్యానిఫెస్టోను గురించి విశ్వసించి ఓట్లు వేశారని, ఫలితంగానే కూటమి ప్రభుత్వం అధికారం ఏర్పడిందని అన్నారు. కావున ఇకనైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డుని పునరుద్ధరించాలని, గతంలో శాంక్షన్ చేసి పెండింగులో ఉంచిన క్లైములకు వెంటనే నిధులు చెల్లించాలని, 1234 మెమోను రద్దు చేసి కార్మికులకు సంక్షేను పథకాలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చెయ్యాలనుకుంటున్న భవననిర్మాణ కార్మికులకి నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దుచేయాలని, కార్మికుల సంక్షేమపథకాల అమలు కోసం ఉద్దేశించి వసూలుచేసిన సెస్ విధులను కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చెయ్యాలని, వివిధ సందర్భాల్లో గత ప్రభుత్వాలు అక్రమంగా తీసుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులను తక్షణమే తిరిగి చెల్లించాలని, అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు గృహనిర్మాణాలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సబ్సిడితో కూడిన లోన్లు ఇవ్వాలని, ఇతర రాష్ట్రాల్లో అమలౌతున్నట్లుగా భవన నిర్మాణ కార్మికులకు మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగడం భాష, రాంబాబు, రాపాక శ్రీను, ముక్కు చందర్రావు, గెంబలి హరి, కే గౌరీశ్వరరావు సిఐటియు నాయకులు రెడ్డి వేణు, బి.సూరిబాబు, ఎస్. ఉమామహేశ్వరరావు, పి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి

- **ప్రజాల సమర్పించిన ఆర్జీలపై సత్వరమే స్పందించాలి జిల్లా కలెక్టర్ యం.మను చౌదరి**

**శామీర్ పేట సెప్టెంబర్ 8(ప్రజాస్వరం)**





ప్రజాల సమస్యలతో సమర్పించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఎల్.బి. హరి ప్రియలతో కలసి కలెక్టర్ ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ఆర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని, దరఖాస్తులపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు. ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. స్వీకరించిన ఆర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, త్వరగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులపై అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణిలో 86 ఆర్జీలు వచ్చాయని, అందులో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.




# మూడుచింతలపల్లి మునిసిపాలిటీ కేంద్రంలో సినిమా షూటింగ్ సందడి

**శామీర్ పేట సెప్టెంబర్ 8(ప్రజాస్వరం**

వి ఎన్ క్రియేషన్స్ బ్యానర్పై, అత్తపు నవీన్ సమర్పణలో రూపొందుతున్న కొత్త చిత్రం "తాంత్రిక". ఈ చిత్రం మొదటి షెడ్యూల్ ఈ రోజు నాగశెట్టిపల్లి గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా దర్శకుడు రాగిరి విష్ణువర్ధన్ మాట్లాడుతూ "ప్రేక్షకులను కట్టిపడేసే హారర్ - సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంతో 'తాంత్రిక' రూపొందుతోంది. విభిన్నమైన ట్రీట్మెంట్తో, ఈ సంక్రాంతికే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం" అని తెలిపారు. ఈ చిత్రంలో హీరోగా గణేష్ రెడ్డి, హీరోయిన్లుగా మౌనిక, శ్రీవాణి నాయుడు నటిస్తున్నారు. ప్రధాన పాత్రధారుల సమీకరణం, హారర్ జానర్లో కొత్త రుచిని అందిస్తుందని యూనిట్ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. టెక్నీషియన్ల విభాగంలో అరవింద్ బల్లేడ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపడుతున్నారు. భయానక వాతావరణం, విజువల్ ప్రెజెంటేషన్కు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. సినిమా ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న వెంటనే, యూనిట్ హైదరాబాద్, అరుకు ప్రాంతాల్లో తదుపరి షెడ్యూల్ ప్లాన్ చేస్తోంది. ఈ సంక్రాంతికి ప్రేక్షకులను భయపెట్టేలా, అదే సమయంలో ఉత్కంఠ రేపేలా "తాంత్రిక" తెరపైకి రానుంది.



## భారత్‌పై అమెరికా మీడియా ప్రశంసలు!

- తగ్గుముఖం పట్టిన భారత్- అమెరికా ఉద్రిక్తతలు
- మోదీ-ట్రంప్ స్నేహబంధంపై అమెరికా నిపుణుల హర్షం
- చైనాకు వ్యూహాత్మకంగా దూరంగా ఉంటున్నారంటూ మోదీపై ప్రశంసలు
- అమెరికా టారిఫ్‌లను తట్టుకుని దూసుకెళుతున్న భారత స్టాక్ మార్కెట్

హైదరాబాద్, ప్రజాస్వరం

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య తాజాగా చోటుచేసుకున్న సానుకూల పరిణామాలను అమెరికా మీడియా, నిపుణులు ప్రశంసిస్తున్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గడాన్ని ప్రముఖ నిపుణుడు గోర్డాన్ చాంగ్ స్వాగతించారు. ఈ పరిణామం భారత్, అమెరికా సంబంధాలలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సోమవారం ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ, గేట్‌స్టోన్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ ఫెలో గోర్డాన్ చాంగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "అధ్యక్షుడు ట్రంప్ తన వైఖరిని కొంత మార్చుకున్నారు. ఇది మంచి పరిణామం. ఎందుకంటే మనం భారత్‌ను చైనా వైపు పోనివ్వకూడదు. ప్రధానమంత్రి మోదీ షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సమావేశానికి హాజరైనా, సైనిక కవాతుకు దూరంగా ఉన్నారు. పశ్చిమ దేశాలకు వ్యతిరేక కూటమిలో తాము భాగం కాదనే స్పష్టమైన సందేశాన్ని ఆయన చైనాకు, ప్రపంచానికి పంపారు" అని చాంగ్ వివరించారు. రష్యా నుంచి ముడి చమురు కొంటున్న ఇతర దేశాలను వదిలేసి, భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని టారిఫ్‌లు విధించడం అన్యాయమన్న భారత వాదనలో నిజం ఉందని అంగీకరించారు.గత వారం వైట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీతో నేను ఎల్లప్పుడూ స్నేహంగానే ఉంటాను. ఆయన గొప్ప ప్రధాని" అని వ్యాఖ్యానించారు. దీనిపై మోదీ వెంటనే స్పందిస్తూ, ట్రంప్ స్నేహభావానికి తాను కూడా అంతే విలువ ఇస్తానని బదులిచ్చారు.మరోవైపు, అమెరికా టారిఫ్‌ల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై పెద్దగా లేదని ప్రముఖ అమెరికన్ పత్రికలు కథనాలు ప్రచురించాయి. గత ఆరు నెలల్లో ముంబై స్టాక్ మార్కెట్ సూచీలు 10 శాతం పెరిగాయని 'ది న్యూయార్క్ టైమ్స్' నివేదించింది. "భారత మధ్యతరగతిలో పెరుగుతున్న విశ్వాసం, దేశీయ ఆర్థిక రంగం బలపడటమే ఈ వృద్ధికి కారణం" అని ఆ పత్రిక విశ్లేషించింది. భారత మార్కెట్లలో విదేశీ సంస్థల వాటా 24 శాతం నుంచి 16 శాతానికి తగ్గి, దేశీయ పెట్టుబడిదారుల ప్రాబల్యం పెరిగిందని పేర్కొంది.ఇదే తరహాలో, 'ది లాస్ ఏంజిల్స్ టైమ్స్' కూడా భారత సోలార్ పరిశ్రమపై ఒక కథనాన్ని ప్రచురించింది. అమెరికా టారిఫ్‌ల ప్రభావాన్ని తట్టుకునేంత పటిష్ఠంగా భారత సోలార్ రంగం ఉందని తెలిపింది. "భారత్‌లో సౌర విద్యుత్‌కు విపరీతమైన దేశీయ డిమాండ్ ఉంది. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల వల్ల, అమెరికాలో అమ్మకాలు తగ్గినా ఇక్కడి కంపెనీలకు నష్టం ఉండదు" అని ఆ నివేదిక స్పష్టం చేసింది. గత దశాబ్దంలో భారత్‌లో సౌర విద్యుత్ ఉత్పత్తి 30 రెట్లు పెరిగిందని, దీని ఖర్చు బొగ్గు ఆధారిత విద్యుత్ కంటే సగానికి తగ్గిందని ప్రశంసించింది.



## ఏసీ కంప్రెషర్ పేలి ముగ్గురు కుటుంబ సభ్యుల మృతి

- ఫరీదాబాద్‌లో ఏసీ కంప్రెషర్ పేలి ఘోర ప్రమాదం
- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు, పెంపుడు కుక్క మృతి
- దట్టమైన పొగతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయిన వైనం
- కిటికీ నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్న కుమారుడు

హైదరాబాద్, ప్రజాస్వరం

హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఓ భవనంలో ఎయిర్ కండిషనర్ (ఏసీ) కంప్రెషర్ పేలడంతో వెలువడిన దట్టమైన పొగకు ఊపిరాడక ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు, వారి పెంపుడు కుక్క ప్రాణాలు కోల్పోయారు. వారి కుమారుడు మాత్రం కిటికీ నుంచి దూకి ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ హృదయ విదారక ఘటన సోమవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఫరీదాబాద్‌లోని ఓ నాలుగంతస్తుల భవనంలో రెండో అంతస్తులో సచిన్ కపూర్ తన కుటుంబంతో నివసిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో భవనంలోని మొదటి అంతస్తులో ఉన్న ఏసీ కంప్రెషర్ పెద్ద శబ్దంతో పేలిపోయింది. ఆ సమయంలో మొదటి అంతస్తు ఖాళీగా ఉంది. ఈ పేలుడు కారణంగా మంటలు చెలరేగి, దట్టమైన పొగలు భవనమంతా వ్యాపించాయి. రెండో అంతస్తులో నిద్రిస్తున్న సచిన్ కపూర్, ఆయన భార్య రింకు కపూర్, వారి కుమార్తె సుజన్ కపూర్ పొగను పీల్చడంతో ఊపిరాడక మరణించారు. వారితో పాటే వారి పెంపుడు కుక్క కూడా ప్రాణాలు విడిచింది. మరో గదిలో నిద్రిస్తున్న వారి కుమారుడు ప్రమాదాన్ని పసిగట్టి, ప్రాణాలు కాపాడుకునేందుకు కిటికీలోంచి కిందికి దూకేశాడు. ఈ క్రమంలో అతనికి తీవ్ర గాయాలు కాగా, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. "పెద్ద శబ్దం విని మేమంతా ఉలిక్కిపడి లేచాము. వెంటనే భవనంలోని ఇతరులను కాపాడటానికి బయటకు పరుగెత్తాము" అని మయాంక్ అనే పొరుగింటి వ్యక్తి విలేకరులకు తెలిపారు. కపూర్ కుటుంబం మూడో అంతస్తును తమ ఆఫీసుగా వినియోగిస్తుండగా, నాలుగో అంతస్తులో ఏడుగురు సభ్యులున్న మరో కుటుంబం నివసిస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## బాధిత సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి

మన్యం జిల్లా : సెప్టెంబర్ 8 (ప్రజాస్వరం)

గుమ్మలక్ష్మీపురం మండలం, కేదారిపురం విలేజ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత, క్రమశిక్షణ కలిగినటువంటి పార్టీ వీరాభిమాని తాడంగి మిన్నారావు (కేదారిపురం సర్పంచ్ భర్త)అకాల మరణం చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియ చేసిన మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి , అలాగే ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల నాయకులు పరామర్శించడం జరిగినది




## సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నాయకుల ధర్నా

జవహర్ నగర్, సెప్టెంబర్ 9, (ప్రజాస్వరం ):

గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 28 డివిజన్ ల లో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ,వీధిదీపాలు తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు సోమవారం సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ మాట్లాడుతూ... భారీ వర్షాల కారణంగా జవహర్ నగర్ లో భారీ వర్షాల కారణంగా అనేక కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బ తిందామని సాధారణంగానే అంతంత మాత్రంగా ఉండే డ్రైనేజీ రోడ్లు ఈ వర్షాల కారణంగా కనీసం అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితిలో ఉన్నాయని వెంటనే మున్సిపల్ అధికారులు కలగజేసుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు. రానున్న బతుకమ్మ పండుగ నేపథ్యంలో అన్ని డివిజన్లో వీధి దీపాలు ఏర్పాటు చేసి మహిళలకు ఇబ్బందులు కలవకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నరసింహులు, సిపిఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి స్వరూప నాయక్, ఏఐటిసి మండల అధ్యక్షుడు ఏ ఎల్లయ్య, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు కోదాసు జయమ్మ,సిపిఐ నాయకులు కే కురుమయ్య, సూర్యం కే గంగారం, రాజు నాయక్,డి మల్లిక,నాగేష్, సురేష్, సాకలి నరసింహ, కిరణ్ కుమార్ అర్జున్, ఏ ఐ టి యు సి నాయకులు కృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య లోటుపై అసంతృప్తి!

- బ్రిక్స్ వేదికగా జైశంకర్ కీలక వ్యాఖ్యలు..

హైదరాబాద్, ప్రజాస్వరం

ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలతో సతమతమవుతోందని, ఈ సవాళ్లను పరిష్కరించడంలో అంతర్జాతీయ వ్యవస్థలు విఫలమవుతున్నాయని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. బ్రిక్స్ దేశాల నాయకుల వర్చువల్ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ, ప్రపంచ వాణిజ్యంలో న్యాయమైన, పారదర్శక విధానాలను అనుసరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్‌ఎస్‌సీ) వంటి బహుళపాక్షిక వేదికల్లో సంస్కరణలు తక్షణావసరమని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రపంచ వాణిజ్య సరళి, మార్కెట్ అవకాశాలు ప్రధాన సమస్యలుగా మారాయని జైశంకర్ అభిప్రాయపడ్డారు. వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి నిర్మాణాత్మక, సహకార వైఖరి అవసరమని, అనవసరమైన అడ్డంకులను సృష్టించడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని హితవు పలికారు. వాణిజ్యేతర అంశాలతో వాణిజ్యాన్ని ముడిపెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. కొన్ని బ్రిక్స్ భాగస్వామ్య దేశాలతోనే భారత్‌కు అత్యధిక వాణిజ్య లోటు ఉందని, ఈ సమస్యకు సత్వర పరిష్కారాలు కనుగొనాలని తాము ఒత్తిడి చేస్తున్నామని ఆయన గుర్తుచేశారు. కరోనా మహమ్మారి, ఉక్రెయిన్, పశ్చిమాసియాలో జరుగుతున్న ఘర్షణలు, వాతావరణ మార్పుల వంటివి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేశాయని జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులను తట్టుకోవాలంటే మరింత పటిష్ఠమైన, నమ్మకమైన సరఫరా గొలుసులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## బహిరంగ మూత్ర విసర్జన వద్దన్నందుకు యువకుడి కాల్చివేత

- అమెరికాలో దారుణ హత్యకు గురైన భారత యువకుడు
- కాలిఫోర్నియాలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కపిల్
- బహిరంగ మూత్రవిసర్జనను అడ్డుకున్నందుకు కాల్చివేత
- 'డంకీ రూట్'లో ప్రాణాలకు తెగించి అమెరికాకు పయనం
- కొడుకు మృతదేహం తెప్పించాలని ప్రభుత్వానికి కుటుంబం విజ్ఞప్తి
- పేద రైతు కుటుంబంలో అంతులేని విషాదం

హైదరాబాద్, ప్రజాస్వరం



అమెరికాలో మెరుగైన భవిష్యత్తును వెతుక్కుంటూ వెళ్లిన ఓ భారతీయ యువకుడి జీవితం ఒక్క తూటాతో అర్ధాంతరంగా ముగిసింది. అత్యంత చిన్న విషయానికి జరిగిన ఘర్షణలో ఓ దుండగుడు అతడిని తుపాకీతో కాల్చి చంపాడు. హర్యానాలోని జింద్ జిల్లాకు చెందిన కపిల్ (26) ఈ దారుణానికి బలయ్యాడు. వివరాల్లోకి వెళ్తే, కపిల్ కాలిఫోర్నియాలోని ఒక స్టోర్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. స్టోర్ బయట ఓ వ్యక్తి బహిరంగంగా మూత్రవిసర్జన చేస్తుండగా కపిల్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం మొదలైంది. ఆగ్రహంతో ఊగిపోయిన ఆ వ్యక్తి కాసేపటికే తుపాకీతో తిరిగివచ్చి కపిల్‌పై కాల్పులు జరిపి హత్య చేశాడని అతని గ్రామ సర్పంచ్ సురేష్ కుమార్ గౌతమ్ మీడియాకు వెల్లడించారు.

కపిల్ ఓ నిరుపేద రైతు కుటుంబానికి చెందినవాడు. ఉన్న కొద్దిపాటి పొలంతోనే అతని తండ్రి జీవనం సాగిస్తున్నారు. కుటుంబానికి ఆసరాగా నిలవాలనే ఆశతో సుమారు మూడేళ్ల క్రితం కపిల్ అమెరికాకు పయనమయ్యాడు. ఇందుకోసం అతని కుటుంబం దాదాపు రూ. 45 లక్షల వరకు ఖర్చు చేసింది. మెక్సికో సరిహద్దు దాటి, పనామా అడవుల గుండా అత్యంత ప్రమాదకరమైన 'డంకీ రూట్' ద్వారా అతను అమెరికాలో అడుగుపెట్టాడు. కపిల్‌కు తల్లిదండ్రులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు ఇలా విగతజీవిగా మారడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కపిల్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు కేంద్ర, హర్యానా ప్రభుత్వాలు చొరవ చూపాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఇటీవలి కాలంలో అమెరికాలో భారతీయులపై దాడులు పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# ఏఆర్ రెహమాన్ కోసం
# రూ.70 లక్షలు వదులుకొన్న శ్రీదేవి



దివంగత నటి శ్రీదేవి చివరి రోజుల్లో నటించిన చిత్రం 'మామ్'. రవి ఉద్యవర్ దర్శకత్వంలో బోనీ కపూర్ నిర్మాతగా చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. ఈ చిత్రం షూటింగ్ రోజులను తాజాగా బోనీ కపూర్ ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. 'మామ్' కోసం శ్రీదేవి ఎంతో కష్టపడినట్లు చెప్పారు.

"శ్రీదేవి బాలీవుడ్‌కు వచ్చినప్పుడు ఆమెకు హిందీ మాట్లాడడం తెలియదు. మొదటి ఆరు సినిమాలకు వేరే వాళ్లు డబ్బింగ్ చెప్పారు. ఆ తర్వాత ఆమె స్వయంగా డబ్బింగ్ థియేటర్‌లో హిందీ పాఠాలు నేర్చుకొని తన సినిమాలకు సొంతంగా డబ్బింగ్ చెప్పడం ప్రారంభించింది. తన చివరి చిత్రం 'మామ్'లో ఎంతో అంకితభావంతో నటించింది. ఈ సినిమాకు తెలుగు, తమిళ, హిందీ వెర్షన్‌లకు స్వయంగా ఆమె డబ్బింగ్ చెప్పింది. మలయాళం పనులను దగ్గరుండి చూసుకుంది. అలాంటి నిబద్ధత చాలా తక్కువమంది ఆర్టిస్టులకు ఉంటుంది" అని బోనీకపూర్ ప్రశంసించారు.

మామ్ కోసం శ్రీదేవి రెమ్యునరేషన్‌లో కొంతభాగం వదులుకున్నట్లు ఆయన వెల్లడించారు. "ఈ సినిమా కోసం ఏఆర్ రెహమాన్‌ను తీసుకోవాలని అనుకున్నాం. అయితే, ఇండస్ట్రీలో ఉన్న ఖరీదైన సంగీత దర్శకుల్లో ఆయన ఒకరు కావడంతో మేం ఆలోచనలో పడ్డాం. అప్పుడు శ్రీదేవి తన రెమ్యునరేషన్‌లో రూ.70 లక్షలు ఆయనకు ఇవ్వాలని చెప్పింది. దీంతో మా పని సులువైంది" అని చెప్పారు. ఇక 'మామ్' సినిమా షూటింగ్ సమయంలో శ్రీదేవి తనతో రూమ్ పంచుకోవడానికి కూడా నిరాకరించిందని బోనీ కపూర్ (Boney Kapoor) తెలిపారు. "పాత్రపై పూర్తిగా దృష్టిపెట్టాలని, మైండ్ డైవర్ట్ కాకుండా ఉండాలని ఒంటరిగానే రూమ్‌లో ఉండేది. నోయిడా, జార్జియాలో షూటింగ్ జరిగే సమయంలోనూ రూమ్‌లో తాను ఒంటరిగా ఉండేది. ఎప్పుడూ స్క్రిప్ట్ ప్రాక్టీస్ చేసుకునేది" అని తెలిపారు.

2018లో శ్రీదేవి మరణించిన విషయం తెలిసిందే. 'మామ్' చిత్రం 2017లో విడుదలైంది. నాలుగు భాషల్లో ప్రేక్షకుల ముందుకువచ్చి బ్లాక్‌బస్టర్‌ను సొంతం చేసుకుంది. రూ.30 కోట్లతో రూపొందించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.175 కోట్లు వసూలుచేసింది.

## బాలకృష్ణకు మరో గౌరవం.. ఆ ఆహ్వానం
## అందుకున్న తొలి దక్షిణాది నటుడు



ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ఖాతాలో మరో రికార్డు చేరింది. ముంబయిలోని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) బెల్‌ను మోగించిన తొలి దక్షిణాది నటుడిగా నిలిచారు. అధికారుల ఆహ్వానం మేరకు ఎన్ఎస్ఈని బాలకృష్ణ సందర్శించారు. వారి విజ్ఞప్తి మేరకు అక్కడ ఏర్పాటు చేసిన గంట (NSE Bell)ను మోగించారు. సంబంధిత ఫొటోలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ గౌరవంపై బాలకృష్ణ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే ఆయనకు 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు దక్కిన సంగతి తెలిసిందే.

ప్రస్తుతం బాలకృష్ణ కథానాయకుడిగా 'అఖండ 2: తాండవం' రూపొందుతోంది. బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంయుక్తా మేనన్ కథానాయిక. ఆది పినిశెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా డిసెంబరు తొలి వారంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆధ్యాత్మిక అంశాలతో నిండిన ఈ మాస్ యాక్షన్ చిత్రంలో బాలకృష్ణ రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ సినిమాకి తమన్ సంగీత దర్శకుడు.

### ఇండస్ట్రీలో మన అనే వాళ్లు ఉండరు..
# ఎవరి స్వార్థం వాళ్లది

ఇండస్ట్రీలో మన అనుకునే వాళ్లు ఉండరని ఎవరి స్వార్థం వారిదని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అన్నారు. ఆయన ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'కిష్కింధపురి' సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఇండస్ట్రీలో స్నేహితులు లేరని తెలిపారు.

"నేను ఉన్నది ఉన్నట్లు మాట్లాడతా. ఓపెన్‌గా ఉంటాను. మనసులో ఏదో పెట్టుకొని ఇలా మాట్లాడితే, ఆటిట్యూడ్ చూపిస్తే అభిమానులు పెరుగుతారేమోనని ఎప్పుడూ లెక్కలు వేసుకొని మాట్లాడలేదు. 'భైరవం' కంటే ముందు చాలా తక్కువగా మాట్లాడేవాడిని. ఈ మధ్య ఎక్కువగా మాట్లాడుతున్నాను. ఇండస్ట్రీకి వచ్చినప్పటి నుంచి ఒకేలా ఉన్నాను. మనసులో ఏదైనా ఉంటే నిద్రరాదు.. ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి. అందుకే ఓపెన్‌గా ఉంటా. నేను ఎవరి విషయంలోనైనా బాధపడితే వాళ్లకు మొహం మీదే చెప్పేస్తాను. 'మీరు అన్న ఈ మాటకు నేను బాధపడ్డాను' అని వాళ్లతో చెప్పేస్తా. నేను తప్పు చేసినా వెంటనే అంగీకరిస్తాను"

"ఇండస్ట్రీలో ఎవరి స్వార్థం వాళ్లకు ఉంటుంది. మన అనే వాళ్లు ఎవరూ ఉండరు. ఇదొక సముద్రం లాంటిది. లోతు ఎంత అనేది దీనిలో దిగిన వాళ్లకు మాత్రమే తెలుస్తుంది. ఇండస్ట్రీలో కూడా ఫ్రెండ్స్ ఉండి ఉండొచ్చు.. కానీ, బయట ఉన్నంత స్వచ్ఛంగా ఇక్కడ ఉండరు. మనతో బాగుంటారు.. మనం పక్కకి వెళ్లగానే మన గురించి మరోలా మాట్లాడతారు. నేనెప్పుడూ ఎవరి గురించి తప్పుగా మాట్లాడను. చిన్నప్పటి నుంచి అంతే. గాసిప్స్ కూడా వినను"

"ప్రేక్షకులు థియేటర్‌కి రావడం లేదనేది చాలా మంది చెబుతున్న మాట. కానీ, మంచి సినిమా అయితే కచ్చితంగా వస్తారని నేనెప్పుడూ నమ్ముతా. ఓ మంచి కథతోనే మా 'కిష్కింధపురి' తెరకెక్కింది. ఆద్యంతం ఈ చిత్రం థ్రిల్‌ని పంచుతుంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి అద్భుతమైన కథని రాసుకుని తెరపైకి తీసుకొచ్చారు. థియేటర్లో ఫోన్ చూసుకునే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా ఈ సినిమా థ్రిల్‌ని పంచుతుంది. సంగీతం, విజువల్ ఎఫెక్ట్స్ ఈ సినిమాకి చాలా ముఖ్యం" అన్నారు బెల్లంకొండ సాయిశ్రీనివాస్.





### శివానీ నగరం ఆ బ్లాక్ బస్టర్ సినిమాలో
# నటించిందని తెలుసా..?

హీరోయిన్ శివానీ నగరం ఇప్పుడు వరుస హిట్స్ తో ఫుల్ జోష్ లో ఉంది. ఆమె చేస్తున్న సినిమాలు మంచి హిట్లు కొడుతుండటంతో ఆమెకు అవకాశాలు వరుసగా క్యూ కడుతున్నాయి. తాజాగా ఆమె నటించిన లిటిల్ హార్ట్స్ మూవీ బ్లాక్ బస్టర్ టాక్ తో దూసుకుపోతోంది. పక్కా హైదరాబాదీ అమ్మాయి అయిన ఈ బ్యూటీ.. మొదట్లో చిన్న పాత్రలు కూడా చేసింది. అప్పట్లో అనుదీప్ డైరెక్షన్ లో వచ్చిన జాతిరత్నాలు ఎంత పెద్ద హిట్ అయిందో మనకు తెలిసిందే. ఇందులో నవీన్ పోలిశెట్టి నటనకు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. పొట్ట చెక్కలయ్యేలా నవ్వించిన ఈ సినిమాలో శివానీ నగరం కూడా నటించింది. కాకపోతే ఆ విషయం చాలా మందికి తెలియదు.

ఈ సినిమాలో ఆమె న్యూస్ ప్రజెంటర్ గా చేసింది. కొన్ని సెకన్ల పాటే ఉండే ఆ పాత్రను శివానీ కాదనకుండా చేసింది. అంతకు ముందు ఆమె కొన్ని వెబ్ సిరీస్ లలో నటించింది. ఆమెకు తొలి సినిమా అంటే జాతిరత్నాలు అనే చెప్పాలి. దాని తర్వాతనే ఆమె అంబాజీపేట మ్యారేజీ బ్యాండు సినిమాలో తొలిసారి హీరోయిన్ గా చేసింది. ఆ మూవీ హిట్ అయింది. దాని తర్వాత రీసెంట్ గా 8 వసంతాలు సినిమాలో నటించింది. ఇప్పుడు లిటిల్ హార్ట్స్ మూవీలో నటించి హిట్ అందుకుంది. తెలుగు అమ్మాయికి వరుస హిట్లు రావడంతో ఆమె క్రేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఇప్పుడు తెలుగు వరుస ఛాన్సులు వస్తున్నాయి ఈ బ్యూటీకి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999